# ఆణిముత్యాలు

## జలంధర

**1948** జులైలో జలంధర మద్రాసులో పుట్టారు. మద్రాసులో ఆ రోజులలో డా॥ గాలి బాలసుందరరావు ఇల్లు చిన్నసైజు శాంతినికేతనంలా వుండేది. వారి కుమార్తెగా ఆ ఇంట పుట్టిన జలంధర ఈ ప్రపంచాన్ని విభిన్నంగా చూడడంలో ఆశ్చర్యంలేదు. ఊహాగానం లత ఈమెకు స్వయాన మేనత్త, జలంధర మూడు నవలలు, వందకు పైగా కథలు రాశారు. రేడియో నాటికలు రచించారు. శీర్షికలు నిర్వహించారు. గృహలక్ష్మి స్వర్ణ కంకణంతో సహా పలు గౌరవాలు అందుకున్నారు. పాఠకులను ఆలోచింపచేసేవే మంచి కథలని ఈమె విశ్వసిస్తారు. ఆమె దానినే అనుసరించారు. ''సాలభంజిక'' కథ వనిత మాసపత్రికలో **1981** (అక్టోబరు)లో మొదటిసారి ప్రచురితమైంది. ప్రముఖ సినీనటులు చంద్రమోహన్ అర్ధాంగి ఈ కథకురాలు.

# సాలభంజిక

''కళ్ళు మనసుకుండే గవాక్షాల్లాంటివి. మీ కష్టాలు, బాధలు కన్నీళ్ళతో దాచేద్దామనుకుంటున్నారా? ఏదీ, ఒక్కసారి తలెత్తి చూడండి'' మెల్లగా కొంగుతో కన్నీళ్ళు తుడుచుకుంటూ సన్నగా నవ్వేసింది శారద. అది కన్నెపిల్ల కళ్ళల్లోంచి మేలుకుని ఉలిక్కిపడ్డ నవ్వుకాదు. కష్టాలు, కన్నీళ్ళు దాటేద్దామని ఇరవైఎనిమిదేళ్ళ యువతి చేసే ప్రయత్నం.

''వెళ్ళి ముఖం కడుక్కుని రండి. కాఫీ తాగుదాం...'' ఆమె వంక చూడకుండా ఉండడానికి ప్రయత్నిస్తూ అన్నాడు అతను.

అది ఫస్ట్‌క్లాసు కంపార్ట్‌మెంటు కూపే...

మెల్లగా రైలు కుదుపులకు బాలన్స్ తప్పకుండా అడుగులు వేసుకుంటూ వెళుతున్న ఆమెను చూస్తూ నిట్టూర్చాడతను.

చల్లని నీళ్ళు... సేద తీరింది. ఆలోచిస్తోంది శారద. ఎంత వద్దు అనుకున్నా బెజవాడ ప్లాట్‌ఫారం మీద-

''వస్తాను శారదా! హ్యాపీ జర్నీ! మీ ఆయనను అడిగానని చెప్పు'' అని వెళ్ళిపోయిన సుధాకర్ గుర్తుకు వస్తూనే వున్నాడు ఆమెకు. కోటి కోరికలతో అతన్ని వెదుక్కుంటూ రాలేదామె. ఈ విశాల ప్రపంచంలనో ఇన్ని కోట్లమంది ఒక్కపాటి మనుష్యుల్లో ప్రేమికుడు, ఇప్పుడు స్నేహితుడిగానన్నా చేయూత ఇస్తాడేమోనని వచ్చింది... అతను? తన స్థితిని గమనించనే లేదు.

''కన్నీళ్ళేమిటి శారదా? అని అడగలేదు. కంట్లో ఏదో పడ్డట్లుంది తుడుచుకో'' అన్నాడు. పెద్ద ఆఫీసర్ ర్యాంక్‌లో ఉన్న తన భర్త హోదా గురించీ ప్రమోషన్ గురించీ అడిగాడు. ఇళ్ళు, వాకిళ్ళు, ఆస్తులు అంతస్థులు వీటి - గురించే మాట్లాడాడు.

''సుఖంగా ఉన్నావా శారదా?'' అని అడగలేదు. ''నీకేం తక్కువ శారదా?'' అన్నాడు. చెప్పాలని తనకూ అనిపించలేదు. ఎందుకని ఇలా? తలుపు దగ్గర నిలబడి ఆలోచిస్తోంది ఆమె.

''అరగంట అయింది వెళ్ళి, ఏమయ్యారా అని భయపడ్డాను రండి'' వెనుకగా రాజశేఖరం.

ఎందుకంత భయం అతనికి? ఏం తెలుసునని? విచిత్రంగా చూసింది. రాజశేఖరం... ఒకప్పుడు కాలేజీలో సుధాకర్. ప్రపంచంలో తామిద్దరం మాత్రమే ఉన్నామని భ్రమపడే తీయటి రోజుల్లో సుధాకర్ డబ్బుతో ఫీజు కట్టుకుంటూ, అతనంటే హీరోవర్షిప్‌తో వుండే రాజశేఖర్ ఇవ్వాళ తమాషాగా తటస్థపడ్డాడు.

అతనిచ్చిన కాఫీ తాగుతూ ఆలోచిస్తూనే వుంది. జీవితం వంచిస్తే పారిపోయి వచ్చింది తను. తనను ఒకప్పుడు ఆరాధించి, వలచి వలపించుకున్న సుధాకర్‌ను ఇవ్వాళ మరేమీ అడగడానికి రాలేదు. ఆత్మనూయనతా లేకుండా ఎక్కడైనా - ఇప్పిస్తాడని ఆశతో వచ్చింది. కానీ అతను మారిపోయాడో, మర్చిపోయాడో, ఏం జరిగిందో

చెప్పనీయకుండానే వెళ్ళిపోయాడు.

గమ్యం తెలియని తను ఏ రైలుని ఎక్కుతుంది? తోటి ప్రయాణీకులకు చోటులేకుండా చేయడమే జీవితధ్యేయంగా పెట్టుకున్న కొంతమందిని చూస్తూ అలాగే నిలబడింది ఆమె. రైలు పట్టాలు కనుచూపుమేర కనబడేవరకు చూస్తోంది. కలవవు తన ఆశయాలు తన జీవితం-ఈ రెండు అంతే.

ఏమిటలా చూస్తున్నారు? సిగ్నల్ ఇచ్చాడు. ఎక్కండి...''ఎవరిదో గొంతు వినబడి తలెత్తింది. తలుపు దగ్గర నవ్వుతూ నిలబడి వున్నాడు రాజశేఖరం.

''రైలు కదులుతోంది. త్వరగా రండి'' చెయ్యి అందించాడతను. ఆలోచించే అవకాశం లేకుండా లోపలికి అడుగుపెట్టింది.

ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంటు, తన దగ్గర వున్నవి నూట యాభై రూపాయలు. నిన్నటి వరకు తను ఒక పెద్ద ఆఫీసర్ భార్య, ఇవ్వాళ? నవ్వొచ్చిందామెకు.

''టిక్కెట్టు సంగతి నేను చూస్తాను. కూర్చోండి''

మాట్లాడకుండా సీట్‌కు ఆనుకుని కూర్చుండి.

సర్వ ప్రకృతి చలిస్తున్నా తను మాత్రం కరుడు గట్టుకుపోయినట్టుగా కూర్చుంది.

''సిగరెట్టు తాగితే మీకభ్యంతరమా?''

తలెత్తి చూసింది. చాలా కాస్ట్లీ సిగరెట్టుతో భర్త తన చేతిమీద మిగిల్చిన మచ్చ ఇంకా పచ్చిగానే వుంది. అప్రయత్నంగా ఆ ముంజేయి తడుముకుందామె. అతను అటే చూస్తున్నాడు.

చటుక్కున ''అబ్బే అదేం కాదు'' అనేసింది.

''ప్రపంచంలో మనిషి 'మీకేం అభ్యంతరం లేదు కదా' అంటూనే నిరభ్యంతరంగా తన పని తను చేసేస్తాడు. ఈ మ్యానర్స్ వెనకాల మనిషి చాలా శాడిస్ట్'' సిగరెట్టు వెలిగిస్తూ నవ్వుతూ అన్నాడతను.

నవ్వేసింది. పక్కకు చూసింది. బుట్టలో ఏవేవో పత్రికలు, తలనూనె, సున్నిపిండి, చిన్న డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లా వుంది. ''అదేమిటి? అవన్నీ ఎలా తెలుస్తాయి విడి విడిగా?'' ఆశ్చర్యంగా అడిగింది.

''అది మాంత్రికుడి పెట్టె మాడం... అలా ఉంటేనే కానీ నాకు తోచదు. టక్కున నాకు కావల్సిన వస్తువు నేను తీసుకోగలను. బెట్... డిసార్డర్‌లో నుండికానీ ఆర్డర్ రాదు నాకు. బిజినెస్ టూర్స్ కదా! అన్నీ అవసరం. సర్దుకోవడం బద్ధకం...'' ఏవో కబుర్లు చెపుతున్నాడతను. పరధ్యానంగా వింటోందామె.

అప్పటికే అతను మూడో సిగరెట్టు తీయడం

## నిరీక్షణ

ఎప్పటికైనా పనికిరాదా అని
ఏళ్ళ తరబడి దాచుకున్న
పాతసామాన్ల మ్యూజియం
మాలోగిలి!

ఎప్పుడైనా చూసుకోవచ్చునని
ఇష్టంగా అట్టిపెట్టిన
పాత ఫొటోల ఆల్బం
మా తెరిచిన కిటికి!

ఎప్పుడైనా గుర్తుకువస్తే
మక్కువ చినుకుల్ని రాల్చే
పాతజ్ఞాపకాల పానశాల
మా వాకిలి!

ఎక్కడైనా బతుకు మెతుకుల
వాసనవస్తే,
ఆబగా ఎగబడకపోయినా
ఆశగా కడుపు తడుముకునే
చల్లారని మా ఆకలి!

ఎవరైనా చూపులగాలంవేసి
నవ్వుల 'ఎర' విసిరితే
స్నేహదాహంతో
చిక్కులు తెచ్చుకునే
మా చెలిమి!

ఏ దిక్కునైనా మబ్బుల మెరుపులు
వెలుగుపావురాల్ని విసిరితే
బతుకు తెల్లవారిందని
మైమరచి పరుగులు తీసే
మా తెలివి!

ఎన్ని శతాబ్దాల నుండి ఎదురుచూస్తున్నామో!
ఎలా చెప్పడం? ఎక్కడని వెదకడం!

జీసనారా

## అమ్మా-నాన్నలు-నాడు-నేడు

అమ్మానాన్నలు ఆదిదంపతులు నాడు
అధోగతిలోనేడు
అరవిరిసిన అరవిందాలు నాడు
వసివాడిన కుసుమాలు నేడు
సంతతికోసం తపించారు నాడు
సంతతితో తాపానికి గురౌతున్నవారు నేడు
తాము పస్తులుండీ సంతుకు పంచామృతం నాడు
అన్నీ ఉండీ ఏమీ తినలేని అనాథలు నేడు
మనది, మనవారన్న భావంలో నాడు
మీరిచ్చిందేముంది-దేహమొకటేనన్న మాటలు
వినలేకనేడు
ఆత్మాభిమానమే సొమ్ముగా బతికారు నాడు
ఆత్మలు ఘోషిస్తుండగా పడిచస్తున్నారు నేడు
అందరికోసం ఆత్మీయతను పంచారు నాడు
అదే మా కొంపలు ముంచిందనే మాట ఆ
వింటున్నారు నేడు
ఆత్మీయత-ఆప్యాయత-ఆర్ద్రతలే ఆస్తిగా ఆనాడు
స్వార్థమే పరమార్థంగా ఉన్న సంతును చూడలేక
ఈనాడు
పిల్లల రోగాలు, రొచ్చులూ సహనంతో
భరించారునాడు
పిల్లలకోసం భోగభాగ్యాల కూడికలో తమకు
రోగాలు, రొచ్చులు నేడు
ఉన్ననాడు ఉడకేసిపెట్టనివారు
పడక మంచం పక్కకెళ్ళి సేవ చేయలేనివారు
పోయింతర్వాత-బోయినాలులెడ్తరు-బొమ్మలు
వెడ్తరు
హారాలేస్తరు-హారతుల్‌వడ్తరు-వీడియోల్దీస్తరు
వాడవాడంతా సందడే సందడి
కేబుల్‌ఛానల్లో ఫొటోలే ఫోటోలు-పాటలే
పాటలు... ఇదీ సంగతి

*మడిపల్లి భద్రయ్య*

చూసింది.

''ఆ చైన్‌స్మోకింగ్ ఏమిటి? మంచిదికాదు వంటికి''

''థ్యాంక్యూ! మరెవరికైనా చెపుతాను''

''అదేమిటి?''

''అంతేకదండి మరీ! మంచి సలహా మరొకరికి చెప్పడానికి తప్ప పనికిరాదు''

మరొకసారి నవ్వేసింది. ఇతనిలో ఇంత హ్యూమర్ ఉందని తను నాలుగేళ్ళ పరిచయంలో ఎప్పుడూ అనుకోలేదు. కేవలం ఒక బీదకుర్రాడిగా, సుధాకర్ డబ్బుపై ఆధారపడే ఒక వ్యక్తిగా కొంచెం తక్కువగానే చూసేది తను అతన్ని. మాసిపోయిన బట్టలు, ఏ ప్రత్యేకతా లేని మొహం. సుధాకర్ చేసే ప్రతి పనీ కర్తవ్యమని ఒప్పుకునే ఇతను, ఈనాడు ఒక గొప్ప వ్యక్తిగా తారసపడ్డాడు. పరిస్థితులనుబట్టి మనిషిలో మరొక వ్యక్తి బయటపడడం అంటే ఇదే కాబోలు అనుకుంది.

''ఇందాక ప్లాట్‌ఫాం మీద సుధాకర్ని మీరు...'' అడిగింది.

''చూశాను. ఇన్‌ఫాక్ట్ వాడి ఇంటికే వచ్చి వెళుతున్నాను నేను...''

''అతని భార్య పిల్లలు బావున్నారా? అడిగే టైం లేకపోయింది నాకు'' మెల్లిగా అడిగింది.

''ఉట్టి ఆడవాళ్ళలా మాట్లాడుతున్నారు. బావుండకపోవడానికి వాళ్ళకు తక్కువైంది ఏమిటట? చూడండి శారదగారూ! సుఖం అనేది చాలా రకాలు. అందులో వ్యక్తిత్వం ఒకటి. చాలామంది ఈ ప్రపంచంలో రెండో రకమునేది ఉందని తెలియకుండానే బ్రతికేస్తున్నారు. మనసు అనేది నిద్రలేస్తే చాలా ప్రమాదమని, మనిషి ముందే దాన్ని మర్చిపోతున్నాడు. కార్లలో తిరగడం,కాస్ట్‌లీ బట్టలు వేసుకోవడం, సంఘంలో డబ్బున్న వ్యక్తిగా గుర్తింపబడడం - సుఖం అంటే ఇదేనని బ్రతికేస్తున్నారు మనుష్యులు. 'అబ్బబ్బ! ఈ జీవితం కన్నా హాయిగా కలో గంజో తాగి గుడిసెలో బ్రతకడం హాయి...' అని చాలామంది కాస్ట్‌లీ మనుషులు అనడం వినే వుంటారు మీరు. అప్పుడు వస్తుంది నవ్వు నాకు... ఎందుకో తెలుసా? వాళ్ళకి దరిద్రం అన్నా, ఆకలన్నా లగ్జరీగా కనిపిస్తుంది. కొంత సుఖం వదిటివారికిస్తే అది దొరుకుతుందని వాళ్ళకు తెలియదు. తెలిసినా చెయ్యలేరు. పంచతంత్రంలో రాని బంగారు కంకణం కోసం ఉన్న ప్రాణాలు తెగించి పులిదగ్గరకు వెళ్ళిన మనిషి మనస్తత్వం ఇప్పటికీ, అప్పటికీ మారలేదు. మీకు తెలుసా? సుధాకర్ భార్య ఐదులక్షల కట్నంతో

వచ్చింది!''

''తెలుసు'' అంది వచ్చే నిట్టూర్పును అపుకుంటూ.

''ఆవిడ బావుంటారా?'' మెల్లిగా సందేహిస్తూ అడిగింది.

సిగరెట్టు కాలుస్తూ, సూటిగా ఆమె కళ్ళల్లోకి చూశాడు. అతని కళ్ళు నవ్వుతున్నాయి.

''మరోసారి ఆడవారిననిపించారు! బావుంటుందా! అంటే నాకంటేనా అనా అర్థం? సౌందర్యం ముఖ్యమను కుంటే మీకంటే అందగత్తె ఎవరు శారదా? అదికాదుగా క్రైటీరియా.

''చూడండి శారదగారూ! దిగజారడంలో రక రకాలు. ఇప్పుడు పదివేలంటే నాకు లెక్కలేదు. కానీ, అప్పట్లో నా చదువుకోసరం ఎంత దిగజారి, యాచించి, ప్రపంచాన్ని బ్రతిమాలి బతికానో నాకు తెలుసు. జీవితానికిక ఏవిధంగానూ పనికిరాని డిగ్రీకోసరం ఎందు కంత బాధపడ్డానో నాకు ప్రపంచం అప్పటికి నేర్పలేదు. విషయమేమిటంటే, ఏమీలేని నేను పదివేలకు దిగ జారాను. అన్నీ ఉన్న సుధాకర్ ఐదులక్షలకు దిగజారాడు. డిగ్రీస్ ఆఫ్ డిఫరెన్స్. అంతే'' అతని కళ్ళల్లో ఎర్రటి జీర... మానసికంగా అతను తిన్న దెబ్బలు చెప్పుకోలేనివి.

మాట్లాడలేదు శారద. ఆలోచిస్తోంది. ఐదేళ్ళు ఒకళ్ళ ఊపిరిగా ఒకరు బ్రతికిన సుధాకర్, తాను ఎలా విడి పోయారు?

''అయాంసారీ శారదా! నన్ను క్షమించు. కులం కానిదాన్ని తీసుకువస్తే ఉరేసుకు చచ్చిపోతానంటోంది మా అమ్మ. నా పరిస్థితి అర్థం చేసుకో'' అని కళ్ళంబడి నీళ్ళతో తన చేతులు పట్టుకుని బీచ్‌లో అడిగిన రోజున-ఎదురుగా వున్న సముద్రం, ఉదయించిన చంద మామ, పీల్చుతున్న గాలి, సర్వం అబద్ధంలా కనిపిం చాయి తనకు. 'ఒక్కసారి సముద్రం ఉప్పొంగి చెలియలి కట్టదాటి తనను తీసుకుపోరాదా?' అనిపించింది. విడిచింది 'నన్ను మర్చిపోతావా?' అని అడిగింది.

''అది అసాధ్యం శారదా!'' అన్నాడు. తరవాత ఐదు వారాల్లో హాయిగా పెళ్ళి చేసుకున్నాడు.

నవ్వొచ్చింది శారదకు.

''కోపంగా లేదూ మీకు సుధాకర్ అంటే?'' అడిగాడు.

''లేదు. ఏ మనిషిమీదన్నాకోపం వచ్చినప్పుడు ఆ మనిషిలో మంచిగుణాలేవో తలుచుకోవాలి. ఈ సూత్రం చిన్నప్పుడే నేర్చుకున్నాను నేను'' అంది కిటికీలోంచి చందమామను చూస్తూ.

## పొట్ట చిట్టా

జానాబెత్తెడు పొట్ట
సర్వందిగమింగే చెత్తబుట్ట
పరచింతనలేని పాపాలపుట్ట
కుయుక్తుల గుట్ట
అడ్డంగా ఆకారాన్ని పెంచేదిట్ట
అక్రమార్జనలచిట్టా
అడ్డుకట్టవేసేదెట్ట?

## అగ్గిపుల్ల

భగ్గున మండే అగ్గిపుల్లను
సర్వం బుగ్గిచేయటం నా లక్ష్యం
అవినీతి కొయ్యలను
అంటించి రగల్చలేక
అంగలారి అలుసయిపోయాను
సమాజం నేలేకుండానే
రగులుకొని అవుతోంది గుల్ల

## లోచనల దండు

పగలంతా పత్తాలేక
శ్రమాంతర విశ్రాంత
ప్రశాంత నడిరేయి
నా బుర్రర తొర్ర నెర్రెల్లోంచి
నిశ్శబ్ద అల్లరితో
బిలబిల బయల్పడి
దశ దిశలా దూసుకువచ్చే
ఆలోచనల దండు
నా తలమగ్గంలో తయారయ్యే
నాణ్యత నేతల కవితా పరంపరల
విలువైన మేలువలువలు

సింగార సుబ్బారాయుడు

ఆశ్చర్యంగా చూశాడు ఆమెను. తలకాయ కిటికీ కానించి, ఒంటినిండా కొంగు కప్పుకుని రైలులో సాటి ప్రయాణం చేస్తున్న చందమామను కన్నార్పకుండా చూస్తోందామె. పసిమి ఛాయ, పెద్ద కళ్ళు, నవ్వే పెదవులు, పొడుగాటి జడ. చాలా సౌందర్యవతి శారద. నిస్సంకోచంగా ఆమెనే- మళ్ళీ చూడనేమో నన్నట్టయి, చూస్తున్నాడతను. చూపులు గుచ్చుకున్నట్లయి, చటుక్కున అతనివంక చూసింది శారద. ఆమెలో స్త్రీత్వం జాగ్రత్తపడింది.

## సత్యమేవ జయతే

**జ**గత్తై విఖ్యాతమై వెలుగులీనిన సంస్కృతికి ఏమి దుర్గతి
జనప్రఖ్యాతమై వెలిగిచెలిగిన సత్కృతికి పది హారతి?
రసపట్టు రహిత కనికట్టు ఎన్నాళ్ళు
విప్పిచెప్పక కప్పిపుచ్చేది ముణ్ణాళ్ళు
పల్లవించిన నయవంచన
ప్రవహించిన 'నయా'వంచన
'సత్యం' అసత్యమని తేలిపోయింది
అబద్ధాల గోడమీద
అద్దాలమేడ కూలిపోయింది
'టాటా'లు కాలేని వాటాదారులు
'విజయబాటా' నడవని వినియోగదారులు
నిజాయితి లోపించిన అంగడి కొలువులో
విజాయితి వ్యాపించిన గొంగడివలువలో
కృత్రిమ ఫలాల నిరీక్ష
కృత్రిమ లాబాల ఆపేక్ష
అవనతించిన అవనిధరలు విహంగాలై విస్తరిస్తే
ధరణిసంతతి మందసాలకు మరోసారి నమస్తే
గురుజాడ అడుగుజాడల చెరిపేసిన మానవుడా
గిడుగుపిడుగు గీతాలకు చెరవేసిన దానవుడా
ప్రజాప్రయోజన పరిరక్షణలో ఎక్కడ ఓ నాయకుడా
అవసరార్థ కృత్యమేవ మృగ్యతే
అనాదిగా సత్యమేవ జయతే

కోటం చంద్రశేఖర్

"ఇప్పుడేం చేస్తున్నారు మీరు? బిజినెస్సా?"

"ఆఁ! చాలా చేస్తున్నాను. డబ్బు సంపాదించడానికి చాలా కష్టపడ్డాను నేను. అనుకున్నది సాధించాను. ప్రస్తుతం అదే నాకు సంపాదించిపెడుతోంది. ఆత్మాభిమానం, గౌరవం, మర్యాద-ఇలాంటివి బీదరికం పేరుతో నానుంచి లాగేసుకుని, ఆ తరవాత డబ్బిచ్చి తన పాపాలు కడుక్కుంటోంది ప్రపంచం"

"పోన్లెండి. మొత్తానికి మీరు కోరుకున్న స్థాయికి వచ్చారు"

"ఆఁ! అదే తమాషా. మనిషి జీవితంలో విషాదం ఏమిటంటే - తనుకోరుకున్నది ఒపందలేకపోవడం; ఒక్కోసారి పొందడం కూడా అన్నాడు ఆస్కార్‌వైల్డ్"

సన్నగా నవ్వేసింది ఆమె.

"ఇవన్నీ ఎప్పుడు చదివారు మీరు?"

"జైల్లో వుండగా"

"జైలా! ఎందుకెళ్ళారు?"

"ఆ! నా దృష్టిలో రైటనుకుని చేశాను. తప్పని జైల్లో పెట్టారు. పాపాలు చేసుకుంటే బైటే వుండేవాడినేమో! ఇదిగో, ఇప్పుడు డబ్బు వచ్చిందిగా, నేను చాలా గొప్ప ఆదర్శంతో జైలుకెళ్ళానని చెప్పుకు బ్రతుకుతున్నారు నాతో అవసరమున్న వ్యక్తులు. లీవిట్" విసుగ్గా అన్నాడు.

ఏదో స్టేషన్‌లో రైలాగింది. నియాన్ లైట్ల వెలుగులో పట్టపగలులా ఉంది. ఎవరో తల్లి తన బిడ్డ చుట్టూ చెయ్యేసి తీసుకువెళుతోంది... ప్రపంచంలో భయాల నుంచి, బాధలనుంచి కాపాడుతున్నట్లు మరింత దగ్గరగా పొదువుకుని తీసుకువెళుతోంది. అదృష్టవంతురాలు. తను మాత్రం ఏం కోరుకుంది? అందని అదృష్టాలు కోరుకోలేదే? తన భర్తకు వండిపెట్టి, బిడ్డలకు జడవేసి స్కూలుకు పంపించి, ఇల్లు శుభ్రంగా పెట్టుకుని శాంతిగా వుండాలని కోరుకుంది. ఎందుకు దొరకలేదు తనకు? కళ్ళంబడి నీళ్ళు తిరిగాయి శారదకు. ఆ తల్లీ బిడ్డా కను మరుగయ్యే వరకూ చూస్తూనే వుంది.

"మీకు పిల్లలు లేరా శారదా?" ఆమెనే చూస్తూ అడిగాడు.

ఉలిక్కిపడింది... పిల్లలు... ఎంత దురదృష్టవంతురాలు తను! కడుపుతో వున్న తనను అనుమానించి, అవమానించి, బలవంతంగా అబార్షన్ చేయించాడు భర్త... బైట ప్రపంచానికి తన ఆరోగ్యం కారణమని చెప్పాడు. ఏడిచింది... కాళ్ళుపట్టుకుని ప్రార్థించింది. వినలేదు. 'భోగం దానికి పిల్లలెందుకే? పుట్టినా నా పిల్లలని గ్యారంటీ ఏమిటి? అని కడుపుతో ఉన్న తనని

డొక్కలో కాళ్ళతో... తన్నిన ఆ రోజు ఒక్కసారిగా ఉప్పెనలా ఏడుపు వచ్చింది శారదకు. ఆపుకోలేక. కొంగు అడ్డం పెట్టుకుని వెక్కి వెక్కి ఏడుస్తున్న ఆమెను కన్నార్పకుండా చూస్తున్నాడు అతను. అతని గుండెల్లో ఏ లావా పొంతుతుందో కానీ, మునిపంటితో పెదవి కొరుకుతూ, గడ్డం కింద చెయ్యి పెట్టుకుని చూస్తున్నాడు అతను.

కాసేపటికి తలెత్తి చూసిందామె. ''సారీ... ఐయామ్ ఎక్స్ట్రీమ్‌లీ సారీ!'' వర్షపు జల్లులో వెన్నెలలా తడికళ్ళతో సిగ్గుతో నవ్వేసిందామె.

''అదెందుకు మళ్ళీ! హాయిగా కరువుతీరా ఆపకుండా ఏడ్చెయ్యగలగడం పెద్ద లగ్జరీ ఈ వెధవ దిక్కుమాలిన ప్రపంచంలో. తెలుసా? ఊఁ! ఇప్పుడు చెప్పండి. ఈ ప్రయాణానికి గమ్యం ఏమిటి?''

''తెలియదు'' రాయిలా సమాధానం చెప్పింది.

''ఏం కావాలి మీకు?'' సీరియస్‌గా అడిగాడు.

ఒక్కసారి ఆడపులిలా కళ్ళెత్తి చూసింది.

''ఈ ప్రశ్న సుధాకర్ అడుగుతాడని వచ్చాను రాజ శేఖరంగారూ! తప్పేనేమో. ప్రేమించినంత మాత్రాన''

''ప్రేమేమిటండీ, అంతా ట్రాష్, ప్రేమ అనేది మరేంలేదు మన ఎగోను తృప్తిపరిచిన వ్యక్తి మనని ప్రేమిస్తున్నాడనుకుని ప్రొసీడైపోవడం. అంతే అంతా రబ్బిష్...''

''ఎందుకు ప్రపంచమంటే కక్ష మీకు?''

''కక్ష లేదు, జాలి. అర్థంలేని పదాలతో ఆత్మవంచన చేసుకొంటోందే అని జాలి. అంతే, ఈ శరీరం మీద పడ్డ దెబ్బలు ఎప్పుడో మర్చిపోయాను. మనసుమీద వాతలు మర్చిపోకుండా పెట్టారు శారదగారూ! ఎందుకు రాదు బుద్ధి?'' సిగరెట్టు విసిరి పుచ్చుకుని అవతలపారేశాడు రాజశేఖరం.

''నేనెప్పుడూ అడగటానికి ప్రయత్నించలేదు. మీ అమ్మానాన్నా లేరా?'' కుతూహలంగా అడిగింది.

''అమ్మ?'' మెల్లిగా సిగరెట్టు తీసి చాలా జాగ్రత్తగా సున్నితంగా దాన్ని వెలిగిస్తూ, కాలుమీద కాలు వేసుకుని హాయిగా పొగవదులుతూ-

''అమ్మ! చాలా గొప్ప ప్రశ్న అడిగారు శారదగారూ! మాతృత్వాలు, మాతృమూర్తులు, ఈ పదాలన్నీ విన్న ప్పుడు నాకేమనిపిస్తుందో తెలుసా? సాహిత్యాన్నంతా తగలపెట్టాలనిపిస్తుంది. మాతృత్వం మర్చిపోయి స్త్రీత్వం మిగుల్చుకోవాలని తపనపడే ఒక గొప్పింటి ఆడబడుచు అక్రమ సంతానాన్ని నేను. తన వందకాసుల బంగారంలో రెండు బంగారపు గాజులు రిక్షావాడికి ఇచ్చి నా పీడ వదిలించుకుంది మా అమ్మ. అందుకే రిక్షావాడి కొడుగ్గానే పెరిగాను.

షిఫాన్ చీరలతో, ముత్యాలహారాలతో గొప్ప ఎక్జిక్యూటివ్ భార్యగా నా తల్లి కనబడింది. ఆవిడ నాకు అమ్మేమో

## శబ్దం

నిలువ నీడ లేకున్నా
జలపాతం ఎగిరెగిరి పడుతుంది
కవిత్వమా!
నిశ్శబ్దం కాకల
శబ్దం నీ జలపాతం
ఎందుకో
రక్తం ఆగిపోయినపుడు
గుండె అడవి పాలయ్యింది
దుఃఖాన్ని కవిత్వం చేయటం
సిద్ధాంతం కాదు
ఎందుకో
అడవి ఇంటిముందుకొచ్చి
అరవటం ప్రారంభించింది
ఆకలి ఆదర్శం కాదు
దోపిడి ధర్మంగా మారిన వ్యవస్థలో
ఆకలి కవిత్వమయి ఆర్తనాదం చేస్తుంది
ఎందుకో
తుపాకీ నేనే రాజ్యమేలుతానని
రాజ్యాంగాన్ని తలకెత్తుకుంది
ఇంకేముంది?-
శాంతి వరద పాలయ్యింది
ఎన్‌కౌంటర్‌లో కంటిలో దీపమయ్యింది
నిశ్శబ్దం కవిత్వం కాదు
ఇప్పటి ఓడిపోయిన జీవితంలో
శబ్దం రాజ్యాంగధిక్కారమయ్యింది
కవిత్వం
నీకు నాకూ శబ్దమయ్యింది

సి.హెచ్.మధు

## హోశియార్!

గత పన్నెండు నెలల కాలపట్టిక తిరగేసాను...
తేదీల గదులన్నీ రుధిర నదులయ్యాయి...
రక్తసలిల లీలల్ని చూసి రోమాలు జ్వలించాయి...
విచ్చలవిడితనం హెచ్చుంయి అచ్చోసిన ఆంబోతయింది..
ముల్లుని ముల్లుతోనే తీయాలని దానవత్వాన్ని ఎన్‌కౌంటర్ చేస్తే
మానవహక్కుల సంఘాలు పెన్‌కౌంటర్ చేస్తున్నాయి...
దానవులకూ మానవహక్కులా?...
ఇక ప్రతి స్త్రీ బురఖా ధరించాలి...
ఘోషా పద్ధతిలో ఇంట్లోనే నడయాడాలి...
అర్ధరాత్రి స్త్రీ స్వేచ్ఛగా నడక దేముడెరుగు...
పట్టపగలే నెలత కలత చెందే వర్తమానం...
రాజకీయ మైలేజీకై నేతల కసరత్తులు...
ఎలుగుబంట్లు కోట్లు కప్పుకుంటున్నాయి...
ధనశీతలత్వం నుండి కాపాడుకుంటున్నాయి...
అనుక్షణం ఆడదాన్ని వేధించుకుతినే మగాడు
ఆస్తులన్నీ ఆమెపేర రిజిస్టరించి సంతృప్తినిస్తున్నాడు...
జైల్లూ... లాకప్పులూ... రాజీనామాలూ..
మీడియాకు పక్షంరోజుల భోజనం లక్షణంగా పెడ్తాయి...
ఇక అసెంబ్లీ బూతుల పర్వానికి తెరతీస్తుంది...
సామాన్య ప్రజ ప్రేక్షకరూపంలో నిత్యవీక్షకులే...
అధికారం కుక్కలు చింపిన విస్తరి కాబోతున్నదట...
కుక్కలెవరు?...యజమానులెవరు?...బిస్కట్లేవి?...
ఓటు బిస్కట్టా?... అక్రమార్కుల్ని అంతమొందించే రాకెట్టా?...
నమ్మకం వమ్మయినప్పుడు అమ్మకానికి అందకుండా
పోరాటరూపాన్ని ప్రదర్శించేది ఓటు...
జర భద్రం... లేదా భవిత ఛిద్రం!

గుండాన జోగారావు

కానీ, నేను కొడుగ్గా ఆవిడకు పనికిరాను. స్టేటస్ కృశ్చను. కన్నబిడ్డలకోసరం ప్రాణాలు బలిచేసే తల్లులున్నారేమో - వాళ్ళకు నా నమస్కారాలు. కానీ, డబ్బుకోసరం కన్న బిడ్డల్ని కసాయితనంగా కన్నెరికం చేయించే తల్లులూ ఉన్నారు. అందుకని మాతృత్వం, దయ, ప్రేమ, అభిమానం... ఇవన్నీ మనిషి తెగకంతా సంబంధించిన పదాలు కావు. ఏ కొంతమంది కోసరమో ఏర్పడ్డవి.

సుఖంగా ఉన్నంతకాలం మనిషి ఈ ముసుగుకింద బ్రతుకుతాడు. అవసరమొచ్చిందంటే, స్వార్థం నిద్రలేస్తే, ఈ పదాలన్నీ ఏకబిగిన చించి, తనక్కావలసినవి తాను పొందుతాడు మనిషి. ఇదే నేను నేర్చుకున్న జీవిత సత్యం''

అతనివంకే ఆశ్చర్యంగా చూస్తోంది శారద. జీవితం చాలా విచిత్రమైంది. తమది ఎన్ని ఏళ్ళ పరిచయం? కానీ, ఏనాడూ అతని కథేమిటో అడగలేదు తను. కనీసం ఆలోచించలేదు. రంగులకలల్లో బ్రతికింది. ఈనాడు జీవితంలో అన్నీ పోగొట్టుకున్న తను, ఎన్నో పణంగా పెట్టి హోదాను గెలుచుకున్న అతను, ఒక రైల్లో ప్రయాణం చేస్తూ ఒకరి గురించి ఒకరు చాలా తెలుసుకుంటున్నారు ఆశ్చర్యం!

''అవునూ, మీ పెళ్ళి ఎలా జరిగింది?'' సూటిగా చూస్తూ అడిగాడతను.

''నేను పనిచేసే ఆఫీసులో అతను జనరల్ మేనేజర్'' చీకట్లోకి చూస్తూ చెప్పింది.

''పెళ్ళికి, ది సోకాల్డ్ ప్రేమే కారణమా?''

''కాదు... వాంఛ... అందమైన స్త్రీ కావాలనే కోరిక. అతని భార్య అనాగరికురాలు. అనాకారి... తన హోదాకు తగ్గ భార్య, క్లబ్బులకు, మీటింగులకు తీసుకువెళ్ళడానికి కావల్సిన భార్య కావాలి. పెళ్ళంటే తప్ప నేను లొంగనని తెలుసు. అది మరొక కారణం''

''అంటే, అతనికి రెండో పెళ్ళని తెలిసీ మీరు...''

''ఛీ! ఛీ! అంత అనాగరికురాల్ని కాదు నేను, పెళ్ళైన సంవత్సరానికి తెలిసింది అతనికి పెళ్ళైందనీ, ఎదిగిన పిల్లలున్నారనీ. ఆ తరవాత కాంప్రమైజ్ అవుదామని ప్రయత్నించాను. కానీ, మొదటి మోజు తీరిన తరవాత అతనికి అనుమానం ప్రారంభమైంది. 'భోగం పిల్ల. తప్పు చెయ్యడం సహజలక్షణం' ఈ ఆలోచన అతణ్ణి రాక్షసుణ్ణి చేసింది. అనుమానాలు, అమర్యాదలు, దెబ్బలు... ఎన్నో!'' ఇప్పుడు ఆమె కళ్ళల్లో దుఃఖం లేదు. మనసు ఏడుస్తోంది.

''డైవర్స్ ఇచ్చేశారా?''

''లేదు. గౌరవప్రదంగా విడిపోయే అవకాశం కూడా కనీసం నాకివ్వలేదు ఆయన''

''ఏం జరిగింది అసలు?''

ఆమె మాట్లాడలేదు. చాలాసేపు అలా మౌనంగా కూర్చుంది.

''చెప్పడం ఇష్టంలేకపోతే...''

''అహాఁ... అదికాదు. నన్నిలా అడిగేవాళ్ళెవరు? చెప్తాను'' కిటికీకానుకుని చెక్కిలిని చెయ్యి పెట్టుకుని, చీకట్లో కనబడని నక్షత్రాలను లెక్క పెడుతున్నట్లుగా చూస్తూ మాట్లాడుతోందామె. ఆమెనే గమనిస్తున్నాడు అతను.

''మీకు తెలుసనుకుంటా, నాకు అమ్మ, అన్న తప్ప ఎవరూ లేరని. అమ్మ అన్నయ్యను ఇంజనీర్‌ను చెయ్యడానికి ఎంత కష్టపడిందో, ఏమేం చేసిందోనాకు తెలుసు. కానీ ఇంజనీర్ అయిపోయాక అతనికి అమ్మ చాలా దిగజారిపోయిన స్త్రీగా కనబడింది. మా నుంచి దూరంగా వెళ్ళిపోయాడు. మా సాంఘిక పరిస్థితులు తెలిసీ మాకు అండగా నిలబడకపోతే పోనీ, కనీసం ఆర్థికంగానన్నా అమ్మకు అండగా నిలబడలేకపోయాడు. అదృష్టవశాత్తు, అప్పటికే నా చదువైపోయింది. ఉద్యోగం వచ్చింది.

''శారదా! కన్నబిడ్డ చేత వినగూడని మాటలు పడ్డాను. ఈ జీవితానికి ఇది చాలు. నువ్వన్నా ఈ ఊబి నుంచి బైటపడు'' కళ్ళంబడి నీళ్ళతో అమ్మ అడిగిన ఆఖరి మాటలివి. అప్పటికే సుధాకర్ నా జీవితం నుంచి తొలగిపోయాడు. బాస్‌గా పరిచయమయ్యారు నా భర్త అప్పుడు. తరవాత ప్రేమపూజారి నన్నారు. నాకూ, సుధాకర్‌కూ ఉన్న పరిచయం, మా ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ అంతా చెప్పాను. ఆలోచించడానికి టైం అడిగారు.

ఆ తరవాత మూడురోజులకు వచ్చి 'పంకంలో పుట్టింది పంకజం. నీ ప్రవర్తన ఆరు నెలలుగా చూస్తున్నాను. చాలామంది సోకాల్డ్ అరిస్టోక్రాటిక్ లేడీస్‌కన్న నువ్వు లక్షరెట్లు నయం' అన్నారు. పెళ్ళిచేసుకోమని బలవంతం చేశారు. ఆనాడు ఆ పరిస్థితిలో అంతకన్నా చేసేదేముంది? నోరులేని దేముడిముందు, అర్థంకాని మంత్రాలతో, అబద్ధపు బాసలతో నా పెళ్లైంది. మూడు ముళ్ళు పడడం ముఖ్యమనుకున్నానే కానీ, అవి గట్టిగా వుండాలంటే మరెన్ని ఉండాలో అప్పట్లోఅర్థంకాలేదు నాకు''

ఆమె ఆపేసింది. అతను ఆమెవంకే చూస్తున్నాడు. ''నా పెళ్లైన సంవత్సరానికే మా పెళ్ళి ఎంత పెద్ద ఫెయిల్యూరో నాకర్థమైంది. నాక్కావలసింది వేరు. అతను నా నుంచి కోరేది వేరు. తప్పదనిపించింది. సరిపెట్టుకున్నాను. అగ్రకులస్థుడిని అనుకునే ఆ వ్యక్తి అలవాట్లలో కానీ, మాటల్లో కానీ ఔన్నత్యం మచ్చుకైనా లేదు. తలెత్తి సూటిగా కళ్ళలోకి చూసి మాట్లాడ్డం తప్పని కట్టుబాట్లతో

## ఏమున్న నేమాయె!

ఎన్నెన్నిమార్లు నీ నుండి తొలగినా
విడనాడకయె వెన్నంటిననుగాచు
నీకంటె నాకెవరు ఆత్మబంధువులు?

ఇది మంచి ఇది చెరుపు యనుచు నేనరగు
చీకట్లు నవిశాల బహుకఠినమార్గాల
దరహాస మృదుకాంతి వరపి క్షేమమరయుదువు!

ఎన్నెన్ని మార్లు నీనుండి తొలగినా.

ఎటనెటకొ భ్రమియించు భ్రమరసన్నిభ
చిత్తశీలమును దండింపకే, నీకడకు
చేర్చుకొందువు నడిపించి పూబాటలన్!

ఎన్నెన్ని మార్లు నీనుండి తొలగినా.

పన్నెత్తి పల్కవొక పలుకు చేబట్టి నిల్పవొక మారు
నిలిచి యుందువు యుగయుగాలు
నీదెసకు నేమరల దరిజేర్చుకొనవేచి

ఎన్నెన్ని మార్లు నీనుండి తొలగినా.

నా పైని నే యాశలిడుకొనవు,
నిను దరియ నే యాశ చూపింప
వాశాంత మాసాంతమగు స్వేచ్ఛనొసగి
యొదిగి యుండెద వొద్దికగ నొకదరిని
నా యంతగానేనె విడనాడి యా భ్రమలు
నిను తలంచెడు క్షణముకై యలుపెరుంగని
కనుల నెదురు చూచెదవు

ఈ ప్రేమ కాననైతి నెటులనీ
మధురస మ్మానైతి నేరీతి
నిను వదలి పరువెత్తనేమాయ
పైగొనెనొ యేమొ యేమున నేమాయె!

పి. శోభాదేవి

## మారని మనిషి

**మా**రుతి నుంచి
పుట్టిన మనిషి
మారనేలేదు
'మారుతి'లోనే
ప్రయాణిస్తున్నాడు

## నాగళ్ళు

**పొ**లాల్లో
పనిలేక
నాగళ్ళన్నీ
నాయకుల బుజాలమీదికి
చేరిపోయినై

## మోక్షం

**రా**మకోటి రాస్తే
నీకే మోక్షం
ప్రేమకోటి రాయి
జాతికే మోక్షం!

## గగనకన్య

**గ**గనకన్య
వానతో ముఖంకడుక్కుని
సాగరదర్పణం పట్టుకుని
హరివిల్లును తిలకంగా దిద్దుకుంది

*చిమ్మపూడి శ్రీరామమూర్తి*

పెంచింది మా అమ్మ. మానసికంగా, శారీరకంగా నన్ను నేను ఎంతో చంపుకున్నాను. రవ్వల దుద్దులతో, పట్టు చీర్లతో, కార్లలో అతనితో, ఒక అంతస్థు చిహ్నంగా, అలంకార ప్రాయంగా తిరిగాను కానీ...'' వాక్యం విరిగింది. బలవంతాన ఆపుకునే దుఃఖం.

''మీరు కోరుకున్ని చాలా తక్కువ. సోషల్ సెక్యూరిటీ. ఆ కొంచెం కూడా ఇవ్వలేకపయింది ఈ ప్రపంచం. అంతే, గడ్డిపూలు తొక్కుతూ మల్లెపూలు కోసుకుంటారు మనుష్యులు''

''కానీ, ఆలోచిస్తే తప్పనిపించడంలేదు రాజశేఖరం గారూ! నేనైనా ఇన్నాళ్ళు నా గురించే ఆలోచించాను. నా బాధేమిటని దుఃఖపడ్డాను. నాలాంటి నలుగురి గురించి నేనేమాలోచించాను? మిగతా ప్రపంచమైనా అంతే. తప్పులేదు''

''నిజం మీరు సిన్సియర్‌గా ఒప్పుకున్నందుకు జోహార్లు. పదివేల రూపాయల జీతంలో వున్న వ్యక్తి కనీసం పదిమంది పరాయివాళ్ళ గురించన్నా ఆలోచించలేకపోవడం అన్యాయమే. సరే కానివ్వండి. తరవాత?''

''చెప్పానుగా. ఉన్నట్లుండి అతనికి భార్యాపిల్లలు వున్నారని తెలిసింది. అదిగాను. 'నీకేం అన్యాయం జరిగిందట? నీ బతుక్కి నా భార్యననిపించుకున్నావు చాలు' అన్నారు. ఆ తరవాత,అసహ్యకరమైన ఆంక్షలు...'' ఆగిపోయిందామె.

''అర్థమైంది. చెప్పలేకపోతే ఆపేయండి'' అతని గొంతులో జీర, బాధ, ఆమె గమనించే స్థితిలో లేదు.

''మూడురోజులక్రితం ఒక డిన్నర్‌కు వెళ్ళాం. పేరుకు అది డిన్నర్ కానీ, నాగరికులమనుకునే మనుష్యుల్లో పశుప్రవృత్తి పచ్చిగా బయటపడే చోటు అది. నా భర్త విపరీతంగా తాగేశారు, ఎవరు తీసుకువెళ్ళారో తెలియదు. నన్ను వదిలి వెళ్ళిపోయారు. అసహ్యకరమైన ఆ వాతావరణాన్ని భరిస్తూ, ఆయన కోసం ఎదురు చూస్తున్న నేను, చాలా భయంకరమైన పరిస్థితుల్లో, మనుష్యుల్లో మృగాలు నిద్రలేస్తున్న సన్నివేశంలో చిక్కుకున్నాను.

ఎలా పారిపోయి వచ్చానో, ఏనాటి పుణ్యం నన్ను కాపాడిందో తెలియదు. చిరిగిన బట్టలు, చెదిరిన జుట్టు... అద్దంలో నా ప్రతిబింబం నాలో నిద్రపోతున్న ఆత్మగౌరవాన్ని నిద్రలేపింది. ఇంటికి రాగానే 'ఎందుకు చేశారీ పని?' అని నిలదీసి అడిగాను. 'ఏమైందిప్పుడు?' చాలా తేలిగ్గా అద్దంలో చూసుకుని టై కట్టుకుంటూ అడిగారు. ఆ చూపులకి, ఆ మాటకి అతణ్ణి హత్య చెయ్యకుండా ఎలా ఉన్నానా అనుకుంటున్నానిప్పుడు.

'ఇదే మీ మొదటి భార్యైతే చేసేవారా?' అని అడిగాను. అంతే. ఆ తరవాత ఆయనలో విజృంభించిన రాక్షసుణ్ణి చూపారు. 'ఆమెకూ నీకూ పోలికా?' అని ఎర దొరికిన పులిలా... ఇదిగో నా సంసార జీవితానికి మధురస్మృతులు'' బెల్టుదెబ్బలు చూపిందామె. నడుంమీద, వీపుమీదా.

''రాక్షసుడు'' పళ్ళు పట పట కొరుకుతూ అన్నాడు రాజశేఖరం.

''సుధాకర్ నన్ను బైటకు నెట్టి తలుపు వేశారు. చేతినున్న బంగారు గాజులు అమ్మి సుధాకర్ కోసరం వచ్చేశాను నేను''

మోకాళ్ళమధ్య తల పెట్టుకుని కూర్చుంది ఏం ఆలోచిస్తోందో, ఆలోచించకుండా ఉండటానికి ప్రయత్నిస్తోందో తెలియలేదు అతనికి.

తూరుపు తెల్లబడుతోంది. మరొక రెండు గంటల్లో తన గమ్యస్థానం చేరతాడు.

''ఇప్పుడే చేద్దామనుకుంటున్నారు?''

''ఎక్కడో తెలియని ప్రపంచంలో రహశాంతంగా బతకాలని ఉంది. రాజశేఖరంగారూ! నాకా అవకాశం ఉందా?''

''కాసేపు నిద్రపొండి. తరవాత చూద్దాం'' దిండు ఇస్తూ అన్నాడతను.

జీవితంలో పెద్ద దౌర్భాగ్యం ఏమిటో తెలుసా... మనం ఇష్టపడే మనుష్యుల ఎదుట చెప్పుకునే ధైర్యం మనకు లేకపోవడం... అది ఈనాడు నేను నేర్చుకున్న సత్యం.

వద్దనుకుంటూనే మీకు ఒక విషయం చెప్పుతున్నాను శారదా ఒకరకంగా ఇది మిత్రవంచనే. మీరు వస్తున్నట్లు సుధాకర్‌కు టెలిగ్రాం ఇచ్చారు. మీరు ఏ పరిస్థితుల్లో వస్తున్నారో అతనికి పూర్తిగా తెలుసు ఎలా? అని అడక్కండి. గత ఐదేళ్ళుగా నేనెక్కడున్నా ఎలా ఉన్నా, మీరేం చేస్తున్నారో, ఎలా ఉన్నారో తెలుసుకుంటూనే ఉన్నాను. కానీ, గొప్పింటి ఇల్లాలిగా మీరు పడే బాధలు నాకు తెలియలేదు నాకు తెలిసేటప్పటికే ఆలస్యమై పోయింది. మీకన్నా ముందే సుధాకర్‌ను కలుసుకుని చెప్పాను నేను.

'ఏం చెయ్యగలంరా? చూస్తూ ఊరు కోవడం తప్ప. డబ్బు కావాలంటే ఇస్తాను అన్నాడు. అతని కన్నా ఒక రకంగా మీ భర్తేనయం ఆమాటే అన్నాను. 'నేను పిరికి వాణ్ణిరా నీకు తెలియదు.నా భార్యకు తెలిస్తే బావుండదు అన్నాడు. మిమ్మల్ని ఇంటికి రానీయకుండా స్టేషన్‌లోనే ఆపడానికే వచ్చాడు అతను. నేనువచ్చి దూరంగా నిల బడి, జరుగుతున్న అద్భుత నాటకానికి పతాక సన్నివేశం చూస్తూ నిలబడ్డాను. కన్నీటితో మీరు ఒంటరిగా నిల బడిపోవడం... సుధాకర్ వెళ్ళిపోవడం... ఆ తరవాత కథ మీకు తెలుసు.

''ఇప్పుడు మీ మరొక ప్రశ్నకు జవాబు చెప్పాలి కదూ, నేను? మిమ్మల్ని ఎందుకు ఇంతగా గుర్తు పెట్టుకున్నానూ అని... చాలా గొప్పగా అందంగా అద్భుతంగా మీ

## ఎలక్షన్స్

పూలతోటల్లో
తుమ్మెదల జుం-జుం మంత్రాలు
వసంత కాలం
కలెక్షన్ల సీజను కదా!

## వి(శ్వ)నాయకుని నిమజ్జనము

అడిగిన
వరాలన్ని ఇచ్చినందుకు కాబోలు
రైతుకు
ఘనంగా నిమజ్జనం
రాజకీయాలు, ఋతువుల
చిందుల సందడితో...

## చిన్ని వెలుగు

ఈ చీకటి
ఆకాశానికి
చంద్రుని తీపి సంతకం
కల్లాకపటంలేని
పాపాయి చిరునవ్వు

## అయోడిన్

సముద్రాన్ని మదించి
ఉప్పు తీశాను
అందరికి వివేకాన్ని పంచాలని

## కవి హృదయం

నేను
పూల తోటలో ఒక పువ్వుని
నా లక్ష్యం ఒక్కటే
అంతటా పరిమళాలు జల్లాలని

## అకాలజ్ఞాని

అంతా తనదంటూ
తాపత్రయపడ్డాడు
పాపం
ఆయువు తనది కాదని
తెలుసుకోలేకపోయాడు

కామెర రఘువర్మ

ముందు నిలబి చెప్పాలనుకున్న విషయాన్ని దైర్భాగ్య వశాత్తు ఈ లెటర్ ద్వారా ఈ మొనాటనీలో ఈ దిక్కు మాలిన రైల్వే కంపార్ట్‌మెంటులో అర్థంలేని పరిస్థితుల్లో చెప్పాల్సివస్తోంది.

శారదా! మిమ్మల్ని నేను... ఎలా రాయాలో తెలి యటం లేదు నాకు. 'ప్రేమించాను' అని రాసి చీప్ చెయ్య లేను దాన్ని. కాలేజీలో వున్ననాటి నుంచి మిమ్మల్ని ప్రతి క్షణం నా కళ్ళల్లో నిలుపుకుని పూజించాను. సుధాకర్ మీ ఇద్దరి మైత్రి గురించి నాకు చెప్పుతూ వుంటే, నేను పడ్డ నరకయాతన అంతా ఇంతా కాదు. కానీ, నాది బయటపడే పరిస్థితి కాదు. సుధాకర్ మూలంగా మీతో మాట్లాడే అవకాశం తీసుకునేవాడిని.

ఏ ధైర్యంతో నిజం చెప్పగలను? మీ ముందు నిల బడి, 'శారదా! నా మనసిది' అని చెప్పే రోజు రావాలని, నేను ప్రయోజకుడినై మీతో సమానహోదాలో ఉన్నప్పుడు చెప్పి, ఒక్కసారి మీ మొహంలో ఆశ్చర్యం చూడాలని ఇలా చాలా చాలా ఊహలు... ఇసకలో మీరు వేసిన అడు గుల్ని చూస్తూ ఆగిపోయే టీనేజ్ ప్రేమ నాది. ఇప్పుడు చెపితే, అమాయకంగా ఉండచ్చు. అట్టవేసిన నా ప్రతి పుస్తకం వెనకాలా మీ పేరు ఉండేది కానీ, నాకా అవకాశం రాలేదు. నేను జీవితంలో ఎదుగుతుండగానే మీకు పెళ్లైంది. ఎవరికీ చెప్పుకోలేని ఈ అనుబంధం నాలో నేను దాచుకున్నాను. తీరని కోరిక తీపిగా ఉంటుందంటారే అలా! ఇన్నాళ్ళకి మిమ్మల్ని కలుసుకోగలిగాను. కానీ, చెప్పుకోలేకపోయాను. కారణం? మీ నిస్సహాయతను అవకాశంగా తీసుకున్నవాడిని అవుతాను.

మీరు కోరిన ప్రదేశం నాకు తెలియదు. కింద ఒక అడ్రస్ ఇస్తున్నాను. అక్కడికి వెళ్ళేటప్పటికి మీకు ఉద్యోగం సిద్ధంగా ఉంటుంది. అది ఒక అనాథాశ్రమం. మనిషిలో తమాషా అదే శారదా! నైట్ క్లబ్‌లు కట్టే సమా జంలోనే అనాథాశ్రమాలు, సేవాసంఘాలు ఉంటాయి. అనాథను కదా, అందుకని నా భాగం అందులో చాలా ఉంది.

''ఔన్నత్యం అనేది ఒక విక్రమార్క సింహాసనం శారదా! పలికితే తప్ప పలకని సాలభంజికలు ఎన్నో. కదిలిస్తే కథలు చెపుతాయి. అధికారమే ఔన్నత్యమను కుని పాపపు పాదాలతో ఆ అధికార సోపానాలు ఎక్కితే, అవి కన్నీరు కారుస్తాయే కానీ కథలు చెప్పవు. ఏదో ఒక నాటికి కొన్ని వేలమంది ఆత్మాభిమానం గల శారదలు, జీవితాలు పణంగా పెట్టిన రాజశేఖరాలు కలిసి మరో ప్రపంచాన్ని సృష్టించిననాడు, మానవత మనిషిలో ఏలికయిననాడు, ఈ మూగజీవుల ఆవేదనలు బయటికి వస్తాయి. అంతవరకు పాపం పరిపాలించే ఈ సంఘం- చీము, నెత్తురు ఉన్న మనిషిని సాలభంజికగా మార్చి, నోరు మూయించే ఉంచుతుంది'' మాట్లాడలేదతను.

చంటిపిల్లలా, తన సర్వ బాధ్యతలు, బాధలు పోయి నట్లు అలసిపోయి పడుకుంది శారద. గులాబీపూవులా ఉన్న ఆమెను చూస్తూ అలానే కూర్చున్నాడు రాజశేఖరం.

❖ ❖ ❖

పేపర్ల వాళ్ళ అరుపులు, టీ, కాఫీ కేకలు... రైల్వే జీవన సంగీతం విని బలవంతంగా నిద్ర లేచింది శారద.

చుట్టూ చూసింది. ఎక్కడున్నదో ఆమెకే అర్థం కాలేదు. మెల్లిగా గుర్తుకు తెచ్చుకుంది. చటుక్కున ఎదురు సీట్లోకి చూసింది. రాజశేఖరం లేడు. అతని సామాను లేదు. గుండె గుభేలుమంది ఆమెకు. అప్రయత్నంగా తన చేతి మరొక గాజు చూసుకుంది. హమ్మయ్య అనుకుంది.

ఒక్కసారి వెర్రిగా నవ్వాలనిపించింది! 'మరొక మొగ వాడు శారదా! అంతే. అన్నయ్య, సుధాకర్, తన భర్త - ఇప్పుడితను.అంతా అంతే. నీకు తెలియని జీవితమైతేగా భయపడడానికి? ఫరవాలేదు. ఏదారీ లేనప్పుడు, కన్న తల్లిలాంటి మృత్యువు వుండనే ఉంది' అనుకుంది. తనకు తాను ధైర్యాన్ని ఊపిరిగా పోసుకోవడం తప్ప దారిలేదు. చేతికేదో తగిలింది. దిండు. నిద్రపోతున్నానని జాలి కబోలు నయమే- అని నిస్పృహగా నవ్వుకుని పక్కకు జరపబోయింది. దిండుకింద ఏదో కవరు 'శారద గారికి' అని రాసి ఉంది. మెల్లిగా విప్పింది. ఐదువందల రూపా యల నోట్లు, తన టిక్కెట్టు! ఉత్తరం మెల్లిగా విప్పింది.

''శారదగారికి!

చెప్పకుండా వెళ్ళిపోతున్నాను. క్షమించండి. మరొక మగవాణ్ణని మనసు రాయి చేసుకోకండి. జీవితంలో దౌర్భాగ్యం... మీరు ఆత్మాభిమానంతో తలెత్తుకుని నిలబడి మరికొందరు శారదలను రక్షించిననాడు మళ్ళీ కనబడతాను నేను!

అందాకా గుడ్‌బై!

మీ

రాజశేఖరం''

ఉత్తరాన్ని గుండెలకు హత్తుకుని నిట్టూర్చింది శారద. మూసి ఉన్న ఆమె వెలుతురు కళ్ళు తమస్సులో ఏ కాంతిరేఖ వెతుకుతున్నాయో, కనబడని ఆత్మను ఏ దివ్యశక్తి ముందు అవనతమౌతున్నదో తెలియదు రైలు మాత్రం వెలుగులోకి దూసుకుపోతూనే వున్నది. ■